# రెండు కానుకలు

నిడుదవోలు పార్వతీశ్వరరావు

ఉమ అతని చెల్లలని అంతవరకు తెలియలేదు నాకు. అసలు అతనికి సోదరి అంటూ ఒకరితే వుందని, ఆమె పేరు ఉమ అని-తనతో బాటే వుందని అతను ఎప్పుడూ నాతో చెప్పనూ లేదు-నేను అడగనూ లేదు. మా యిద్దరిమధ్యా యిష్టాగోష్ఠిలో ఈ ప్రశంసే రాలేదు. పైగా అతని బాధ్యతాయుతుల భోగటా తెలుసుకోవాలన్న బులుపాటం కూడ అంతగా కలుగలేదు నాకు.

ఆవేళ సాయంత్రం మామూలుగా మా పెదనాన్నగారి ఆఫీసుకు వెళ్ళా. అక్కడే మా సుధ చిన్న ఆఫీసర్ గా వున్నాడు.

"ఇవాళ లక్ష్మణ సుధ రాలేదేమండీ! పెదనాన్నా!" అన్నా ఆత్రతగా నేను కాలిడగానే అతను లేకపోవడం గమనించి.

"ఏమోనోయ్. ఈ రోజు రావని మాత్రం కబురు చేసాడు, నాకూ చాలా యిదిగానే వుంది. అతనిగురించి తెలుసుకోవాలని-నువ్వు ఎలాగా వచ్చావు కాబట్టి-నీకు వాళ్ళ యిల్లు తెలీదుగా-ఈ ఆఫీసు బంట్రోతుని తీసుకెళ్ళి-అతని క్షేమ సమాచారము కనుక్కోరా" అని ముద్దుగా సాగనంపేరు నన్ను.

ఆ శ్రీబాయపుగుంటుడిని మార్గాభిజ్ఞుణిగా చేసికొని వెళ్ళి ఆ యింటికెదురుగా నిలబడగానే-భళ్ళున తలుపు తెరువబడింది, ఆమె అగుపడింది.

వినీల కుంతలాలు లలాటఫలకంమీద చిందులాడుతూ దోబూచులాడుకొంటున్నాయి తమలో తాము. నాజూగ్గా జూకాలు ఆవిడగారి కపోలయుగళాన్ని ముద్దుగొంటున్నాయి, ఆమె వినతవదనయైనప్పుడల్లా. తెల్లని పట్టీ అంచులుగల బ్లేక్ టిష్యూ శారీ ధరించింది. ఇక అట్టే మర్యాదగా వుండదని అంగీరను అంతగా పరికించి పరీక్షించలేదు, లేకపోతే అదికూడ చెప్పేవాడనే,

"రండి-మీ రాకకోసం ఎదురుచూస్తున్నాం" అనేసరికి రాపడి పోయ్యేను. నా అంచనాలు ఏమైనా సుధకాని ఈమెకు తెలిపాడా! అనుకున్నా-లేకపోతే ఫలనా 'నేను' అని ఈ నవోఢకు ఎట్లా అవగాహన అయింది? కాంపతీవి కలలోగాని కనబడలేదుకదా! అబ్బే! నేను యింతకుముందు ఈ స్వర్ణవిగ్రహాన్ని అవలోకించలేదే-ఏం? కాకతాళీయం!

సరి ఏదైనా మన మేలుకొలుకే అనుకొని స్వాభావికమైన రూపసౌందర్యం స్వరసౌభాగ్యంతోకూడా యినుమడి అయిందికదా అని ఆశ్చర్యపడుతూ ఆమె అడుగుజాడల ననుసరిస్తూ అతగాడ్ని సమీపించేను.

'వంట్లో ఎదోలా ఉన్నట్టుంది. తలనొప్పి, జలుబు కలిసి ఒక్కసారే వచ్చాయి. దానికి తోడు తలదిమ్ము ఎలానో వుందేవుంది. మా సునంద నిర్బంధంవల్ల ఆఫీసుకు రాలేకపోయి కబురు మాత్రం పంపగలిగాను. ఇప్పుడు నీవు వస్తూంటే నిన్నుగురించి చెప్తూ చూచి మా ఉమను పంపా క్రిందకు నిన్ను మేడమీదకు తీసుకురమ్మని. చూచావుగా మా ఉమా కుమారిని" అని ప్రశ్నార్థకంగాను అడిగాడు మా సుధ, నాకు సాజాత్యాభిమానంతో స్వాగతంయిచ్చి నన్ను తన ప్రక్కకు కూర్చోబెట్టుకొన్నతర్వాత.

'అవునులే, యిప్పుడేలా వుంది, పాపం! కొంచెం తేలికగా ఉందా' అన్నా అతని నుదుటిమీద చెయ్యివేస్తూ, సానుభూతి చూపిస్తూను.

'ఆఁ...ప్రొద్దున్నంతదీనిగా లేదు, నయంగానే వుంది. చెల్లాయ్-ఆ కాఫీ తీసుకొనిరా. మన ఉమాకాంతంకు యిద్దాం. పాపం! అలసిసొలసి వచ్చినట్టున్నాడు' అన్నాడు సుధ సోత్ప్రాసంగాను, నవ్వుతూ నా వీపు నిమురుతూను,

అప్పుడు చెప్పేడు-ఉమగురించి - పాతకాల చదువు పూర్తిచేసిందని. నేను పొంకుపొందటం ఎత్తుకొన్న విషయాల అనీప్సను, అంతకన్నా అతను హెచ్చు చెప్పలేదు, నేను అడగనూ లేదు. తెలుసుకోవాలన్న జిజ్ఞాస ఉన్నా అడగటానికి ధైర్యం వచ్చి ఏడిస్తేకదూ నాలో!




Copyright · Horlicks Ltd

ఇంతకూ, నాకూ అతనికి పరిచయమై నెల్లాళ్ళయింది. అదైనా ఏమిటి, మా పెద్దనాన్నగారి ప్రోద్బలంవల్ల నేనో కళాశాల విద్యార్థిని. అతను ఆఫీసరు.

ఇంతట్లోకి 'గణేష్' కాఫీ ట్రేతో ఆమె సాక్షాత్కరించి తామరతూడులాంటి చేతితో పైరిణీని కొంతకొంతగా కనుపింపజేసేలాగ, పైటను సవరిస్తూ నునుసిగ్గు చిఱునవ్వు దొంతరులతో ఆ కప్పు కాఫీ అందజేస్తూంటే, మందహాసరుచిరాంచితవదనంతో నేను స్వీకరించడమే మా ప్రప్రథమ పరిచయ సమావేశం—సన్నివేశం—సంఘటనకూడ.

ఆ నాటినుండి అతనున్నా లేకపోయినా కూడా వాళ్ళయింటికి అప్పుడప్పుడు వెళ్తూండడం బాగా పరిపాటయింది.

౨

'నాకిలా ఊరకే ఉండడం అంత యిష్టం లేదు. ఏమీ తోచటంలేదుకూడాను. మా అన్నయ్య తనమానాన్ని ఆఫీసుకు వెళ్ళడం, మీరైనా అప్పుడప్పుడుగదా రావడం!

నాకు చిన్నచిన్న ముద్దొచ్చే పిల్లలకి చదువు చెప్పాలని వుందండి. నా శక్త్యనుసారంగా, మీ పెద్దనాన్నగారి పిల్లలున్నారు కదూ మీ దొడ్డమ్మగారితో చెప్పరాదూ—నా ఈ కోరిక తీర్చరాదా?" అంది ఉమ. ఒకనాడు ఆమెను కలుసుకున్నాక మాటల సందర్భంలో.

"తప్పకుండా-నేను చెప్పి ఒప్పిస్తా-అవునన్నట్లు జ్ఞాపకంవచ్చింది. మా దొడ్డమ్మ నన్ను పిల్లలకి ప్రవేటు చెప్పమంది. లేకపోతే ఎవరినైనా పెట్టమంది. 'నేను ఊరకే చెప్పేదానికంటే, మరొకరిచేత చెప్పిస్తే వారికి జీవనోపాధిగా వుంటుంది మన పిల్లలు శ్రద్ధాభక్తులతో వింటారు. నేర్చుకొంటారు' అని ఊహించి నాకు తీరుబాటు లేదని నేనే మేష్టార్ని కుదురుస్తానని చెప్పా!

బాలల్ని భయభక్తులు కలిగేలా తిట్టి, కోపగించి, కొట్టి చదువు చెప్పేకంటే, వాళ్ళను ఆదరించి, ఆనందించి, ఆడించటం నాకు ఎక్కువ యిష్టం. నాపుట్టుకు నేను వెళ్లేనంటే చాలు, వాళ్లు ఆకాశాన్ని అందుకొంటారు పాపం!" అని పనికిరాని బాతాఖాని బాగా వేసి మా ఆవాసం జేరుకొన్నా.

కార్యదర్శిని కావడంవల్ల ఈ కళాశాల సారస్వత సభలమూలాన్ని, పరీక్షలమూలాన్నీ, ఎడతెరపి లేకుండా స్నేహితులం తండోపతండాలుగా నన్ను కలుసుకుంటూండడంవల్ల, ఎప్పటికప్పుడే మా దొడ్డమ్మగారి యింటికి వెళ్లకుండా అయింది వారం రోజులనుండి.

ఆఫీసు కాలేజీల సౌకర్యాలవల్ల అయితేనేం! పిల్లల బడులు, చదువులవల్ల నయితేనేం? మేము ట్రిప్లికేన్‌లోను మా పెద్దనాన్నగారు మైలాపూర్‌లోను ఉండవలసివచ్చింది. మాకూ వాళ్లకు ఆరు కాన్ల దూరం అద్దెబస్సుమీద అయితే.

మా దొడ్డమ్మ వేరో మేష్టార్ని పెట్టిందని కర్రకరిగా తెలియడంవల్ల, ఏమైనాసరే అనుకొని ఆ నాడే దొడ్డమ్మదగ్గరకు వెళ్లి:

'మేష్టార్ని పెట్టేవేమిటి దొడ్డమ్మా? ఎంత జీతం ఏర్పాటుచేసావ్ ఆయనకి? అన్నా ఎంతో నమ్రతగా. నా ముఖ్యకార్యంకోసం, నా భావి సౌఖ్యంకోసం.

"ఆయన కాదు-ఆమె...ప్రస్తుతం 15 రూపాయలకు అనుకుంటున్నాం" అన్నాది దొడ్డమ్మ ఈ వింతప్రశ్నకు నవ్వుతూ.

'' ఇంతోటి చదువు చెప్పటానికి 15 రూపాయలా? నేను 10 రూపాయలకు బాగా చెప్పే లేడీ టీచర్ని తీసుకొస్తాను. మిగిలిన అయిదు రూపాయలు వుంటే ఎందుకైనా పనికివస్తాయికదూ'' అని అన్నానో లేదో, గబుక్కున అడ్డంగా సునంద వచ్చి విసుగ్గా "పో-అన్నయ్యా-ఎప్పుడూ నీవింతేను. ఎంతబాగా చెప్తోంది పిల్లలకి చదువు! వాళ్లకి ఆమె అంటే ఎంత ప్రేమ. నాకూ ఆమెకూ ఈ వారం రోజులలో ఎంతగా స్నేహం ఏర్పడిపోయింది. పోనీ పైవాళ్ల నా అనుకోడానికి దగ్గర బంధువులాయను. మీరు ఆమెను మాన్పించినా నేనుమాత్రం ఆమె సహాయం అపేక్షిస్తూ కలుసుకోక మానను'' అంది సునంద భీష్మించికొని. మా దొడ్డమ్మ పెద్ద కుమార్తె సునందా ఉమలు పోతపోసిన విగ్రహాలు. రూపు రేఖల్లో, వ్రాతచేతల్లోకూడ.

''దాని మాటకేంగాని...సరే...నీ యిష్టం'' అని దొడ్డమ్మ నోటినుండి ఆ మాటలు ఆకరించే సరికి తేనెరూపంలో నా హృదయతీగమునందలి రక్తం వొక్కసారి చరియించినట్లయింది

౩

వెంటనే యింటికి వచ్చి నా శరీర రథాన్ని—

* ఆనందనాటి

నగిషీలు చెక్కి, వార్నిషు పూసి ఉమకు ఎప్పుడు ఎరింగిద్దామా అని ఉవ్విళ్ళూరుతూ, గృహప్రవేశం చేసేసరికల్లా డీలపోతూను.

రాయిడి లేక వివికంగా వున్నగదిలో మాటే యిని బోటుగా తల టేబిలుమీద ఆనించి శూన్యంగా చూస్తూన్న ఉమ నావైపు పూర్తిగా తిరిగింది. నా బాతాఖానీ విని కాబోలు.

"మనసులోనిమాట మబ్బులో ఎండా ఎలా తెలుస్తాయి" అన్నా బుజగిస్తూను. ఆమె మొహాను పైకి మృదువుగా ఎత్తుతూ.

కించిత్ నా స్పర్శసౌఖ్యంవల్ల కాబోలు సిగ్గుపడి కొంచెం వెనక్కి జరుగుతూ "ఇక నేను చదువు చెప్పక్కర్లేదట. పిల్లలందరికి నేను మానటం ఏం యిష్టంలేదు. పైగా ప్రక్కవాళ్ళుకూడా నాచే చెప్పించడం మానివేసారు. నాకు ఈ ఉద్యోగం పోయినందుకు విచారంలేదు కాని... సునందకుమాత్రం నావల్ల మా అన్నయ్యను నమ్ముకొన్న ఆమెకు ఆశాభంగం కలిగిస్తానేమో అని దిగులు దిగులుగా వుంది. వాళ్ళు నాకన్నా 10 రూపాయలకే అడమేష్టర్ని పెడతారటగా" అందో లేదో, ఇక నా సంగతి చెప్పాలా! వర్తమానం—నే నెలాంటి పరిస్థితిలో ఉన్నానో—అనేక ఆలోచనలు—నేను తీసుకొన్న గోతిలో బాగా పడ్డానన్న మాట ఈ గాతు అటుంచి, ఇదా సంగతి! నేను ఎన్నిసార్లు పిలిచినా, నాతో సభలకి సమావేశాలకి సుధ రాకపోవడానికి కారణం! పైగా నేను ఎప్పుడు ఉమ యింటికి వెళ్ళినా "మీ పెద్దనాన్నగారి యింటికి వెళ్ళాడు" అని ఉమ చెప్పటం, యింకా ఆఫీసుపనిమీదేమో అనుకొనేవాడిని. సుధ సునందని, పిల్లల్ని బీచికి తీసుకొని వెళ్తూండడంకూడ చూస్తిని. అరె! ఎంత గమత్తు చేసాడు. సుధ ప్రొద్దుట సునంద అడిన ఆఖరు మాటలు యిప్పటికి అర్థంచేసుకొన్నాను. సుధ ఎంత మంచివాడన్న కొట్టాడు. ఎటొచ్చి నేను దురదృష్టవంతుణ్ణా!

"సరి—రేపేగదా వాళ్ళయింట పండుగు" అని దుదకంఠంతో మాత్రం అనగలిగి గిరుక్కున యింటికి వచ్చానో లేదో మా యింటిల్లపాది ప్రయాణం అవుతున్నారు మైలాపూరుకు మా దొడ్డమ్మ పండక్కి ఆహ్వానించిందని. వెతకబోయే తీగ కాళ్ళకు తగిలినట్లయిందికదా అనుకొన్నా.

౪

"సరే ఏం చేద్దాం? తప్పుచేసినందుకు యింకో అయిదు రూపాయలు హెచ్చించి యిరవైచేసి ఆమెనే పెట్టించు" అన్నా సావిట్లో సహావేశమైన మా బంధువులతో పరివృత అయిన మా దొడ్డమ్మను చూసి—అన్ని సంగతులు ఆమె మనస్సుకెక్కినట్లు నచ్చేలాగ చెప్పినతరువాత. ప్రొద్దుట కాఫీలు అయినాక పిల్లలతో యిల్లు కలకలాడుతుంది.

"సరే ఏం చేస్తాం? ఆమెను తీసుకోనిరా!" ఎలా అందోకూడా గమనించలా మా దొడ్డమ్మని. అలా అనడమేమిటి. నేను బయలుదేరడమేమిటి! చెప్పలేను! అర్థాంగా ఎదురు గదిలోంచి కర్టను తొలగించి సునంద, ఉమను చరాచరా లాక్కొస్తూంది. వాళ్ళ వెనువెంటగా సుధ! ఏం యథార్దృచ్ఛికం! తెల్లమొహాం వేస్తూ విస్తుపోయి చూస్తున్నా.

"అయితే జీతం హెచ్చించినందుకు మా అన్నయ్యకు బహుమానం!" అంది సునంద తమాషాగా.

"ఇదే—నీకు పంపుగ బహూకరణ" అంటూ దొడ్డమ్మ ఉమ రెండు చేతుల్ని నాలో చేస్తూ నీ చిన్నతనంలో లాహోర్ కు వెళ్ళిన మీ పెద్ద మేనత్త సంతానం ఈ ఉమా సునంద. నీకు ఎవరూ నచ్చకపోవడం మూలాన్ని, నీకోసం అని వాళ్ళను రప్పించి యింత కష్టపడ్డాను" అని దొడ్డమ్మ.

"మరి...అయితే...మా సునంద ఒదినగారి మాటో..." అంది మెల్లగా నా మునివేళ్ళను నొక్కుతూను ఉమ.

చూద్దుముగా! అప్పుడే మా పెద్దనాన్నగారి అధ్యక్షతని ఆ యిద్దరి చేతులు కలుపబడి మమ్మల్ని చూస్తూ, ముసిముసి నవ్వులు ఒలికిస్తూన్నారు ఒకరికొకరు మా సునందా సుధలు.

పెళ్ళిమాటు లేమాటేమిగు. ప్రధానం జరిగిపోయిందిగా.

"ఇదంతా మీరు మాచే ఆడించిన నాటకం అనుకుంటా" అన్నా అంతా గ్రహించి మా దొడ్డమ్మ పెద్దనాన్నలను చూస్తూను.

"అ...ఏదో లే...మీరు బాగుండడమే మాకు కావల్సింది. యిక లేవండి తలంట్లుకు నీళ్లు మరిగిపోతున్నాయ్" అని దొడ్డమ్మ ఆశీర్వదించింది.

... ... ...

ఉమ నాకు కానుక, సుధ సునందకు కానుక—మా ఈ నూతన మిథునద్వంద్వం మా కుటుంబానికి కానుక.

ఇవే మేము మీకు అర్పించే కానుకలు.